# పేదరికాన్ని వరించిన ప్రభుత్వ ఉద్యోగం

- అంబేద్కర్ కాలనీలో సంబరాలు
- మాధవిని సన్మానించిన కాలనీవాసులు

బూర్గంపహాడ్, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)

ఇష్టంతో కష్టపడి చదివితే ఎలాంటి ఇబ్బందు లున్నా.. ఆటంకాలు ఎదురైనా.. అవాంతరాలు.. పేదరికం వెంటాడుతున్న... అనుకున్న లక్ష్యానికి చేరుకోవచ్చని నిరూపించింది నిరుపేద కుటుంబా నికి చెందిన కేసుపాక మాధవి.. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన నర్సింగ్ ప్రభుత్వ ఉద్యోగాల్లో మండల కేంద్రమైన బూర్గం పాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన మాధ విని ప్రభుత్వ ఉద్యోగం వరించింది. కొత్తగూడెం లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నర్సింగ్ ఆఫీసర్ గా ఉద్యోగ బాధ్యతలు మాధవి స్వీకరిం చింది. ఈ మేరకు మండల కేంద్రమైన బూర్గంపా డులోని అంబేద్కర్ కాలనీ వాసులు ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించిన మాధవిని ఘనంగా సన్మానించి సత్కరించారు.





**పేదరిక వెంటాడుతున్న.. వదలని లక్ష్యం**

బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన కేసుపాక భూషణం- వెంకటమ్మ దంపతులకు చెందిన కుమార్తె కేసుపాక మాధవిని అటు పేదరి కం వెంటాడు తున్నా.. అనేక కష్టాలు ఎదురవు తున్న.. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగింది. తల్లిదం డ్రులు కూలి నాలి పనులు చేసుకొని కుటుంబా న్ని పోషిస్తున్నారు. ఈ దంపతులకు కలిగిన నలు గురు సంతానంలో మూడో కుమార్తె మాధవి చిన్న తనం నుంచి చదువుల పట్ల ఎక్కువ మాకు చూపేది. ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు బూర్గంపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసాన్ని కొనసా గించిన మాధవి, ఇంటర్మీడియట్ ఎర్రుపాలెం మండలంలోని టీ.ఎస్. ఆర్.జె.సి.లో చదివింది. అనంతరం హైదరాబా దులోని ఉస్మానియా మెడి కల్ కాలేజీలో బిఎస్ నర్సిం గ్, ఎంఎస్ నర్సింగ్ పూర్తి చేసింది. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నర్సింగ్ ఉద్యోగ అవకా శాలు కల్పించ డంతో తొలిసారి ఉద్యోగ అవకాశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉద్యోగాన్ని మాధవి దక్కిం చుకుంది.

**మాధవిని సన్మానించిన కాలనీవాసులు**

బూర్గంపాడులోని అంబేద్కర్ కాలనీకి చెందిన మాధవి ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడం పట్ల బూర్గంపాడు అంబేద్కర్ కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మాధవిని పూల మాలతో శాలువాలతో సన్మానించి సత్కరిం చారు.అదేవిధంగా అంబేద్కర్ యువజన నాయ కులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతున్న యువతకు మాధవి ఆదర్శంగా నిలుస్తుందని వారు అన్నారు. చదు వుకు పేదరికం, కష్టాలు, ఇబ్బందులు ఎదురైనా అనుకున్న లక్ష్యం సాధించినప్పుడు కష్టాలకు తగ్గ ప్రతిఫలం తప్పక లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేసుపాక పుల్లయ్య, కేసుపాక రఘురాం, కేసుపాక డాక్టర్ మహేష్, కేసుపాక రాజేష్, తోకల శంకర్ రావు, పుట్టి ప్రసాద్, తోకల నాగ రాజు, తోకల రాము, కడారి శ్రీను,అలవాల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరపిచ్చుకలను సంరక్షించేలా..

## ప్రకృతి ప్రేమికుడి వినూత్న ఆలోచన

- దాలి నాయుడు స్ఫూర్తితో మొక్కల రాజశేఖర్ ముందడుగు
- గూడెంలోని వివిధ ప్రాంతాల్లో ధాన్యం కంకులు ఏర్పాటు
- ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన
- వినూత్న ఆలోచనతో మన్ననలు పొందుతున్న రాజశేఖర్
- రైతు నేస్తాలు ఊరపిచ్చుకలకు ధాన్యపు కంకులు కట్టండి
- ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్

కొత్తగూడెం, ఫిబ్రవరి13(కెరటం ప్రతినిధి)



అంతరించిపోతున్న ఊరపి చ్చుకలను సంరక్షించేందుకు ప్రకృతి ప్రేమికుడు, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కొట్టూరు. నుర్వి రాజశేఖర్ గారు అలియాస్ మొక్కల రాజశేఖర్ నడుం బిగించారు. రైతు నేస్తాలు అయినటువంటి ఊరపిచ్చు కలతో పాటు వివిధ పక్షులకు ఆహారాన్ని అందించేలా ధాన్యపు కంకులను భద్రాద్రి కొత్తగూడెంలో వివిధ ప్రదేశాలలో కట్టి అంతరించిపోతున్న ఊరపిచ్చుకలను రక్షించాలని ముందడుగు వేస్తూ అందరిని ఆలోచింపచేస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాల్లోకి వెళితే..

ఆంధ్రప్రదేశ్లో తునిలో ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు పోలుపర్తి. దాలి నాయుడు ఊరపిచ్చుకలకు, ఇతర పక్షులకు ఆహారం అందించేందుకు ధాన్యపు కంకులను నులక దారంతో అందంగా తయారుచేసి వాటిని చెట్లకు కట్టి ఇండ్ల వద్ద కూడా కట్టి ఎందరినో ఆకర్షింపచేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని చూసి ఆకర్షితులైన మొక్కల రాజశేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనూ చేపట్టాని ఆలోచనతో దాలి నాయుడిని సంప్రదించగా, ఆయన పార్సిల్లో వివిధ రకాల ధాన్యపు కంకులను పంపినారు. వాటిని భద్రాద్రి కొత్తగూడెంలో వివిధ ప్రదేశాల్లో కట్టి ప్రకృతి ప్రేమికులకు కూడా ఈ విధంగా కట్టాలని కొందరికి అందజేసినారు. అంతేకాదు ఇంటింటికి తిరిగి ధాన్యం కంకులను ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు. దాలి నాయుడు అందరికీ ఆదర్శమని, ఆయన స్పూర్తితో ధాన్యం కంకులు ఏర్పాటు చేస్తున్నామని, రైతు నేస్తాలు ఊరపిచ్చుకలకు ధాన్యపు కంకులు కట్టాలని ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మొక్కల రాజశేఖర్ కోరారు.




